కర్నూలు | నంద్యాల వార్త

21 ఏప్రిల్, 2025 సోమవారం పేజీలు 4

ఉచిత మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకుని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు నంద్యాలసేవా ప్రగతి, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ సమక్షంలో ఉచితమినరల్‌వాటర్ ప్లాంటును ఆంధ్రప్రదేవ్ రాష్ట్రన్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత మినరల్ వాటర్‌ప్లాంటు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చాలామంది రోగులు ఆసుపత్రికి

వచ్చి వెళ్తుంటారన్నారు. వారి దాహాన్ని తీర్చే విధంగా వాటర్‌ప్లాంటు ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొణిదేలలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

నందికొట్కూరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొణిదేలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సంధర్భంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డిశబరి, డాక్టర్.పిఇ. శివచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింధి. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సంధర్భంగా ఎం.పి.బైరెడ్డి శబరి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్యశిబిరాన్ని ఎం.పి.ప్రారంబించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు నిరంతరం ప్రజల కోసం పనిచేసే ముఖ్యమం త్రి పుట్టిన రోజు సంధర్భంగా ఉచిత వైద్యశిబిఇరం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అంధించేందుకు మంచి వైద్య నిపుణులతో ఏర్పాటు చేశామని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎం.పి.తెలిపారు. నియోజకవర్గంలో నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ముందుగా గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు ఎం.పి.కి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డ.పి.సోమశేఖర్‌డ్డి, డా.జితేంధర్‌జైన్, డ.బి.అనూషరెడ్డి, డ.మల్లికార్జున, డ.జగన్‌మోహాన్‌రెడ్డి, టిడిపి నాయకులు డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ శివన్న, బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ నిర్ణయాలు..చర్చనీయాంశాలు..!

- పది ఫలితాలు రాకున్న ఇంటర్ ప్రవేశాలు..
- ఏప్రిల్ II వరకు కొనసాగిన మూల్యాంకనం..
- ఫలితాలు రాకమునుపే ఏప్రిల్ 7 నుండే ఇంటర్ అడ్మిషన్‌లు..
- ఈ సంప్రదాయం మంచి పద్ధతి కాదంటున్న విద్యారంగ నిపుణులు..

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాశాఖలో తీసుకుంటున్న నిర్ణయాలు, గందరగోళానికి దారితీస్తున్నాయి. పదో తరగతి ఫలితాలు వెలువడకముందే ఇంటర్మీడియెట్ అడ్మిషన్లకు అనుమతినిచ్చిన తాజా నిర్ణయాల ద్వారా విద్యారంగంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు..ఈ చర్య ప్రభుత్వ కళాశాలలపై ప్రతికూల ప్రభావం చూపుతూ, ప్రైవేట్ కళాశాలలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూర్చేలా ఉందని విద్యార్థి సంఘాలూ ఆరోపిస్తున్నాయి..జరిగిన పదో తరగతి పరీక్షల మూల్యాంకనం ఏప్రిల్ 9న అధికారికంగా ముగిసినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఏప్రిల్ II వరకు కొనసాగింది.. అయితే ఫలితాల విడుదలకు ముందే ఏప్రిల్ 7 నుంచి ఇంటర్ అడ్మిషన్‌లకుఅనుమతినిచ్చిన ఇంటర్మీడియేట్ బోర్డు నిర్ణయం విద్యార్థులను గందరగోళానికి గురి చేస్తోంది.. సాధారణంగా పదో తరగతి ఫలితాల తరువాతవారం లేదా పది రోజుల వ్యవధిలో అడ్మిషన్లు ప్రారంభమయ్యేవి.. ఈసారి మాత్రం ఈ సంప్రదాయాన్ని విడనాడడం విద్యరంగ నిపుణుల ఆందోళనకు కారణమయింది..

కోసిగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

ప్రభుత్వ కళాశాలలపై ఒత్తిడి:
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఈ నిర్ణయం వల్ల తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.. గతంలో ఫలితాల ఆధారంగా విద్యార్థులు తమకునచ్చిన కళాశాలను ఎంచుకునే అవకాశం ఉండేది.. కానీ ఈ సారి అడ్మిషన్లు ముందుగానే ప్రారంభం కావడంతో చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో సీట్ల శాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని విద్యాశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సుమారు వేలల్లోసీట్లు ఉండగా ఈ ఏడాది అడ్మిషన్లు 30 నుంచి 40 శాతం తగ్గే అవకాశం ఉందని అంచనా ఉంది..

కార్పొరేట్ కళాశాలల దందా:
ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలోని కార్పొరేట్ కళాశాలలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి.. ముఖ్యంగా ఈప్రైవేట్ కళాశాలలు విద్యార్థులను ఆకర్షించేందుకు వివిధ ఎత్తుగడలు వేస్తున్నాయి.. అంతేకాక కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఫీజులు తగ్గింపు, ఉచితహాస్టల్ సౌకర్యం, ల్యాప్‌టాప్‌లాంటి ప్రలోభాలతో విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.. అయితే చేరిన తరువాత అదనపు ఫీజులు, దాచిన ఖర్చులతో తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

సెలవులపై విద్యార్థులు సతమతం:
పదో తరగతి పరీక్షల అనంతరం విద్యార్థులు సాధారణంగా వేసవి సెలవులను ఆస్వాదిస్తారు.. కానీ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే ఇంటర్ ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయం విద్యార్థులను ఒత్తిడికి గురి చేసింది.. ఈ నిర్ణయం కార్పొరేట్ కళాశాలలకు మేలుచేస్తుందని ప్రభుత్వ కళాశాలల్లో తరగతులు నిర్వహించడం కష్టతరమవుతుందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి..ఈ సందర్భంగాఒక విద్యార్థి సంఘం నాయకుడు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయని,ప్రైవేట్ కళాశాలలకు కొమ్ము కాసే ఈ విధానాలు సరికాదన్నారు..

తల్లిదండ్రుల ఆందోళన:

ఈ గందరగోళ నిర్ణయాలతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పదో తరగతి పరీక్ష ఫలితాలు రాకమునుపే ఇంటర్మీడియెట్‌లోఏ గ్రూపు తీసుకోవాలో తెలియని పరిస్థితి ఉందని, దీంతో పాటు అడ్మిషన్లు గురించి ఇప్పటి నుండే నిర్ణయం తీసుకోవాలంటే ఎలా సాధ్యం..ప్రైవేట్ కళాశాలలు ఫీజుల ఆఫర్లతో...

● వివరాలు 2లో

వరుస అకాల వర్షాలతో గగ్గోలు పెడుతున్న మామిడి రైతులు

- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:
ఇటీవల వరుసగా అకాల వర్షాలు, గాలులు అధికంగా వీస్తుండడంతో మామిడి తోటలు కుదేలవుతున్నాయని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు. మండలంలో ఎంబాయి మామిడి పంటకు పేరుగాంచిన గ్రామంగా ఉంది. అలాగే పలు గ్రామాల్లో రైతులు వర్షాభావం కారణంగా సాధారణ పంటల కన్నా మామిడి పంటను సాగు చేయడం జరిగింది. అయితే ఇటీవల వరుసగా అకాల వర్షాలు కురుస్తుండడంతో మామిడి చెట్లకు ఉన్న పిందెలు, కాయలు రాలి నేలన పడుతున్నాయి. దీంతో కౌలుకు తీసుకున్న మామిడి వ్యాపారులు ఈ వర్షాల కారణంగా లక్షల్లో నష్టాలు వాటిల్లుతాయని వాపోతున్నారు. పంటలు అంతంత మాత్రంగానే ఉండడంతో వాటికి మందులు, ఇతర పోషకాలను అందించేందుకు లక్షల్లో ఖర్చు అయిందని అలాగే రైతులకు లక్షల్లో కౌలు చెల్లించామన్నారు. అకాల వర్షాల కారణంగా పండిన పంటంతా నేలపాలవుతుందని మామిడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



గొప్ప పరిపాలనాదక్షుడు చంద్రబాబు

- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్, టిడిపి నేత ఫిరోజ్
- నంద్యాల టిడిపి కార్యాలయంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గొప్ప పరిపాలనాదక్షుడని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్ కొనియాడారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ వసంతంలోనికి అడుగిడుతున్న సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం(రాజ్‌టాకీస్) నందు కేక్ కట్‌చేసి, రక్తదానశిబిరం ఏర్పాటుచేసి పలువురు రక్తదానం చేసి చంద్రబాబుపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్, మాజీ మంత్రి ఏరాసుప్రతాపరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్‌లు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్‌లు మాట్లాడుతూ పోరాటపటిమ కలిగిన నేతగా విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాదిమందికి స్ఫూర్తిగా తెలుగు, వెలుగు నారాచంద్రబాబునాయుడు అని కొనియాడారు. 75వ వసంతంలోనికి అడుగుపెడుతున్న ఆయన రాజకీయప్రసా ్థనం ఒక సుదీర్ఘగాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాలోల కొనసాగుతూ ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంటూ తనదైన ముద్రవేసుకున్నారన్నారు. రాజకీయ చతురత, పరిపాలనా దక్షణ, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలిపాయన్నారు. చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా మార్చడంలో కీలకపాత్ర పోషించారన్నారు. సైబరాబాద్‌నిర్మాణం, హైటెక్ సిటి స్థాపన ఆయన విజన్‌కు నిదర్శనాలన్నారు. పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. చంద్రబాబు నాయుడు రాజకీయజీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడన్నారు. ప్రజల ఆకాంక్ష లను ప్రతిబింబించేలా విధానాలు రూపొ ందించగలరని కొనియాడారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించేలా చేయగలరని, ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రత్యర్థులను ఎదుర్కొనే తీరు ఎంతో మందికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డు ఇం చార్జిలు, గ్రామ ఇంచార్జిలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందిపెట్టిన అకాలవర్షం

రుద్రవరం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

మండలంలో ఆదివారం కురిసిన అకాలవర్షం రైతులను ఇబ్బంది పెట్టింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురియడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చేతికి అందిన వరిపంట ఎక్కడ నోటికి అందకుండ పోతుందోనని రైతులు రాత్రివేళలో సైతం కోతలు ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ జనం వర్షము కురియడంతోచల్లటి గాలిని ఆస్వాదించారు.

జిల్లాలో అగ్నిప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:
అని న్న ముఖ్యమైన ప్రదేశాల్లో అగ్నిప్రమాదాల నివారణ గురించి పూర్తి అవగాహన కల్పించాలని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అగ్నిమాపక వారోత స్సవాల సందర్భంగా అధికారులను కోరారు. ఆదివారం కర్నూలు ఏ క్యాంపు అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక ముగింపు వారోత స్సవాల సమావేశంలో మంత్రి ప్రసంగిస్తు జనసంద్రంతో ఉండే అపార్ట్‌మెంట్‌లు సినిమాహాల్స్, ఆసుపత్రులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, పాఠశాలలు, పరిశ్రమలు, పెంట్రోల్ పంపులు మొదలగు ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా మరియు జరిగితే ఆస్తి, ప్రాణనష్టాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు అక్కడున్న వారికి వివులంగా తెలియజేయాలని అగ్నిమాపక అధికారులను కోరారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు చిన్నప్పటి నుండి అగ్నిప్రమాదాల సమయంలో చేయల్సిన ఫోన్ నం.101 గురించి అవగాహన కల్పించాలని కోరారు. అభివృద్ధి చెందిన దేశమైన సింగపూర్ నగరంలో కూడ అగ్నిప్రమాదాలు జరగడం మరియు మనరా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమారుడు అందులో ఉండి చిన్న ఆరోగ్యసమస్యతో క్షేమంగా బయటపడడం మనం గమనించాం. అలాగే రాయలసీమలో ఎక్కువగా అగి న్న ప్రమాదాలు, మా ప్యాక్టరీలలో జరుగుతుంటాయి. కానీ ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా మా సిబ్బందికి అన్ని విధాల శిక్షణ అవగాహలు కల్పించడం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక కార్యాలయాలకు అవసరమైన పరికరాలు సదుపాయాలు నా దృష్టికి తీసుకువస్తే వాటి కొరకు రాష్ట్ర

ప్రభుత్వంతో చర్చించి ఆ మేరకు వసతులు కల్పించడానికి మంత్రిగా కృషిచేస్తానని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రాధాన్యత చాల ముఖ్యమైందని అగ్నిప్రమాదాలు భూ కంపాలు, వరదలు వచ్చినప్పుడు వీరు ముందుండి మన ప్రాణాలు, అస్తులు కాపాడుతారని తెలిపారు. వీరి సేవలు వెలకట్టలేనివని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో మంత్రి టీజీ భరత్ః చివరగా మంత్రి మాట్లాడుతూ ఈరోజుమన రాష్ట్రముఖ్ యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం ఈసందర్ భంగా ఆయనకు ఈ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ముఖ్ యమంత్రి విజనరీ లీడర్, ఆయన దగ్గర మంత్రిగా పనిచేయడం వల్ల చాల విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. విజన్ 2020లో జరిగిన హైదరాబాద్ అభివృద్ధి అందరికి తెలిసిందే అని తెలిపారు. ఆయన విజన్-2047తో ఇప్పుడు తన రాష్ట్ర అభివృది ్ధ జరుగుతుందని తెలియజేస్తు కేక్ కటౌచేసి అక్కడున్నవారికి తిపించారు. ఈసమావేశంలో రీజనల్ ఫైర్ అఫీసర్ జోన్-4 భూపాల్‌రెడ్డి, డి స్ట్రిక్ ఫైర్ అఫీసర్ అవినాష్ జయసింహా, జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అదికారి అనుపమ, డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, జిల్లా కో-అపరేటివ్ అధికారి రామాజంనేయులు, కార్పొరేటర్లు పద్మలతరెడ్డి, పరమేశ్వర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

- రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన ఘనత బాబు సొంతం
- గొప్ప పాలనదక్షకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్20, ప్రభాతవార్త:
బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మురియు మౌలిక సదుపాయాలు శాఖ మ ంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాక్షాంక్షలను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలోని మహిళల వార్డులోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నెతెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాట పటిమతో సాధించే వరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ



తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన రాజకీయ చతురత పరిపాలన దక్షత ప్రజలను మెప్పించే వాక్చతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపియని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్ యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలను రూపొందించగలరని కొనియాడారు. గత పాలకుల విధ్వంస పాలనతో అనాథగా మారిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంతో తిరిగి గాడిలో పెట్టిన చంద్రబాబు పాలనను యవత్తు దేశం చూస్తుందని ఆయన అన్నారు. భగవంతుడు మా నాయకుడికి ఆయురారోగ్యాలు అందించి భవిష్యత్తులో ఈ రా ష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా శక్తినివ్వాలన్నారు. ముఖ్యమంత్రి రా ష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేయడంతో నిరుద్యోగాన్ని పారదోలే విధంగా పరిశ్రమలు రాష్ట్రానికి పరిగెత్తుకువస్తున్నాయని ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సూపర్‌సిక్స్ అమలులో భాగంగా ఇప్పటికే పింఛన్‌ను రూ.4వేలుకు పెంచి దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నమన్నారు. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని దేశ రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వంతో చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోతారని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అటువంటి విజనరీ లీడర్ నాయకత్వంలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి,జిల్లాకు, నియోజకవర్గానికి సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్ యమంత్రి చంద్రబాబునాయుడు మార్గనిర్దేశకత్వంతో నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటయ్యను దర్శించుకున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహ స్వామి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదివారం దర్శించు కున్నారు. ముందుగా ఉపకమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధి కారి రామాంజనేయులు ఆధ్వర ్యంలో ఆలయ మర్యాదలతో వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామి వారి శేషవ స్త్రాలను కప్పి జ్ఞాపికను తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు అందించడం జరిగింది.

మిడుతూరు మండలంలో భారీ వర్షం..

మిడుతూరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త:
మిడుతూరు మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులు తో కూడుకున్న భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎటువంటి వర్షసూచనలేని వాతావరణం ఉన్న సాయంత్రం నాలుగు గంటల నుండి నెమ్మదిగా వాతావరణం లో మార్పు రావడం విపరీతమైన ఈదురుగాలులు వీచడం వాటికి ఉరుములు మెరుపులు తోడవడంతో దాదాపు గంటసేపు ఉరుముల శబ్దాలతోనే నిండిపోయి ఉంది. దీనికి తోడు వర్షం మొదలై గంటసేపు కురిసింది. ఉరుముల శబ్దాలు భారీగా వినపడిన ఎక్కడైనా పిడుగులు పడిన సందర్భాలు కూడా ఉంటాయి కానీ, జనవాస ప్రాంతాలపై ఉరుములు ప్రభావం లేనట్లే . ఏదేమైనా గంటసేపు వాతావరణ ప్రభావం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాని పరిస్థితి నెలకొంది.

అభివృద్ధికి పారదర్శకుడు సీఎం చంద్రబాబు

: చిప్పగిరిలో సీఎం 75వ జన్మదిన వేడుకలు

చిప్పగిరి, ఏప్రిల్, 20, ప్రభాతవార్త:
అభివృద్ధికి పారదర్శకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని టిడిపి సీనియర్ నాయకుడు జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, చిప్పగిరి ఎంపీటీసీ ఎల్లంకి రజిని పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరి బస్టాండులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ నేమకల్లు లాయర్ షేక్షావలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలను తిలకించడానికి మండలంలోని ఆయా గ్రామాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సీఎం జిందాబాద్, ముఖ్యమంత్రి జిందాబాద్, జై బాబు జై జై బాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కొనియాడారు. తొమ్మిది నెలల కాలంలో ఈ గ్రామంలో చూసిన సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టి త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నాడు అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ కు చాలా అవసరం అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మంత్రి నారా లోకేష్ అభివృద్ధికి శ్రీకారం చుట్టాడని కూడా కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు వల్ల తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్దన్ స్వామి, భోగేష్ స్వామి, పోతురాజుల రాముడు, సర్పంచ్ పురుషోత్తం, బంటనహళ్ సురేష్, మాజీ ఎంపిటిసి నరసింహులు,

నీటి సంఘం అధ్యక్షులు దానప్ప, మార్తాండ, నగరడోన అంజి యాదవ్, కొండ గోవిందప్ప,చిప్పగిరి ఎలంకి నాగరాజు, ఎల్లంకి అమరేష్, గడే కంటి భీముడు, గుమ్మనూరు శ్రీధర్, పురుషోత్తం, కొండ రామాంజనేయులు, కుందన గుర్తి దుబ్బ నెట్టప్ప, ఏరూరు ఆటో రామాంజనేయులు, ప్యాట్లో రామాంజనేయ, దొల్తాపురం రామాంజనేయులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం..

కర్నూలు విద్య ఏప్రిల్ 20 ప్రభాతవార్త: శ్రీవిశ్వావసు నామ సంవత్సర శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని స్థానిక కర్నూలు సూర్య దేవాలయం సమీపంలో ఉన్న, వివేకానంద నగర్ , ఉద్యోగ నగర్ ఏరియాల్లో.. త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు...శ్రీరామ అంటే అర్థం వివరణ : "శ్రీ = మోక్షం , రా = జన్మ లేకుండా నశించడం , మ = జీవుడు... కావున శ్రీ రామ అంటే జీవుడు జన్మలు లేని వాడై దేవుని లోకి ఐక్యం కావడమని అర్థం". కృతయుగం నుండి శ్రీ రామ అనే పేరు ఉండేది. మోక్షం ను అర్థించే జ్ఞాన జిజ్ఞాసులు శ్రీరామ అనే పేరు పలికెడివారు., అలాగే పుట్టిన శిశువులకు ఆ పేరు పెట్టేవారు.. త్రైతా యుగం లో శ్రీరాముడి వలన ఆ పేరు, అందులోని గొప్ప భావం ఇంకా ఎక్కువ ప్రాచుర్యం లోకి వచ్చింది.యుగాది పండుగ ఆధ్యాత్మిక రహస్యం:ఉగాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు., పూర్వం ఉగాది రోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారు.. తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ, అధ్యక్షుడు, సభ్యులు పురుషోత్తం గారు, ఓబులేసు, సుధాకర్, శివ, వేణు, అక్షిత్, అవినాష్, లత, మోనిక లు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తిదాయకంతో.

ఆదోని ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

మట్టిలో మాణిక్యం దళిత నిరుపేద కుటుంబంలో జన్మించి ఇంటర్ ఒకేషనల్ కోర్స్ 958 మార్కులు సాధించి స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన నాగనాథనహళ్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర ను ఘనంగా సన్మానించి విద్యార్థి ఉన్నత చదువులకు అండగా ఉంటామని భరోసాఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు భూపాల్ చౌదరి మరియు యువ నాయకులు మారుతి నాయుడు. ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ ఆదోని వన్నె తెచ్చే విధంగా మార్కులు సాధించినందున ఎంతో గర్వకారణమని రాఘవేంద్ర ఉన్నత చదువుల కోసం దాతలు ముందుకు రావాలని సహాయం కోరడం సోషల్ మీడియాలో చూసి నారా లోకేష్ స్ఫూర్తితో ఈరోజు రాఘవేంద్ర ఘనంగా సన్మానించి ఇకనుంచి ఉద్యోగం పొందే వరకు చదువుకయ్యే ఖర్చులు మొత్తం భరిస్తామని రాఘవేంద్ర చదువుకు అన్ని విధాల ఆదుకుంటామని నాగ నాతనహళ్లి గ్రామ టిడిపి నాయకుల సమక్షంలో హామి ఇవ్వడం జరిగింది. ..భూపాల్ చౌదరి మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబం నుంచి ప్రభుత్వ కళాశాలలో చదువుతూ స్టేట్ ర్యాంక్ సాధించినందుకు రాఘవేంద్ర గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఇకపై రాఘవేంద్ర కీ ఉన్నత చదువు కు అయ్యే ఖర్చును మారుతి నాయుడు భరిస్తానని మాటివ్వడం జరిగిందని అలాగే మారుతి నాయుడు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అడుగు జాడల్లో నడుస్తూ టీం సీఎంఎన్ పేరిట ఆదోని నియోజకవర్గం లో ఇప్పటికే పేద ప్రజలకు సేవలు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం పట్ల మనస్ఫూర్తిగా మారుతి నాయుడుని అభినందిస్తున్నామని అలాగే భవిష్యత్తులో ఇలాంటి పేద విద్యార్థులకు మరియు పేదలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరడమైనది.ఇందులో తెలుగుత యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు నాగనాథనహళ్లి గ్రామ టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, రామకృష్ణ,నరసప్ప,రాఘవేంద్రరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మంజునాథ్ గౌడ్ మరియు విద్యార్థి రాఘవేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ప్రత్యేక విచారణాధికారిగా డిఎల్‌పిఓ

మంత్రాలయం,ఏప్రిల్ 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గత అయిదు సంవత్సరాలుగా జరిగిన ప్రభుత్వ పనులను విచారించేందుకు ఆదోని డిఎల్‌పిఓను పంచాయతీరాజ్ కమీషనర్,డిపిఓలు ప్రత్యేక అధికారిగా నియమించినట్లు ఫోరంఫర్ ఆర్‌టిఐ జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్ విజయ్‌కుమార్ ఆదివారం విలేకరులకు తెలిపారు.గత అయిదు సంవత్సరాల్లో జరిగిన ప్రభుత్వ పనులపై.అభివృద్ధి నిధులపై విచారణ చేయాలని గతంలో పంచాయతీరాజ్ కమీషనర్,జిల్లా కలెక్టర్,సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.ఇందులో భాగంగా అధికారులు స్పందించిప్రత్యేక విచారణాధికారిగా డిఎల్‌పిఓను నియమించారన్నారు.మార్చి 10వ తారీఖున అదేశాలు వచ్చినా నేటివరకు డిఎల్‌పిఓ విచారణకు రాకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటింటకుండా కాలాయాపన చేసుస్తున్నారన్నారు.పంచాయతీ కార్యదర్శిని కాపాడాలనే ఉద్దేశంతోనే డిఎల్‌పిఓ విచారకు రావడం లేదన్నారు.కావున డిఎల్‌పిఓను విచారణాధికారిగా తప్పించాలని,మరో అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని కోరారు.

తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు సిఎం చంద్రబాబు

– మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న

పగిడ్యాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :

తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాయతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడనీ నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న అన్నారు. పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలకు అభిమానులకు పంపణీ చేశారు. ఈ సందర్భంగా చిమ్మె బిచ్చన్న మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, అమరావతి సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి రాష్ట్ర దశ, దశ నిర్దేశకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు.ఈలాంటి జన్మదినవేడుకలు మరెన్నో జరుపుకోవాలనీ, ఆయుఆరోగ్యాలతో నిండు నూరెళ్ళు జీవిస్తూ పమాజానికి సేవచేయాలనీ అందుకు దేవుడు శక్తిని ప్రసాధించాలనీ మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిని నాయకులు రమణారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మెన్ వెంకటేశ్వర్లు, అడ్డాకుల వెంకటేశ్వర్లు, తోగట శివ, సుధాకరెడ్డి, ఈదెన్న,తదితరులు పాలొన్నారు.

విద్యాశాఖ నిర్ణయాలు..చర్చనీయాంశాలు..!

(మొదటి పేజీ తరువాయి) : బలవంతం చేస్తున్నాయి.. అని విద్యార్థి తల్లి వాపోయింది.. ఇక జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్యమరింత తీవ్రంగా ఉంది.. ఎందుకంటే ఆర్థిక స్థోమత తక్కువ ఉన్న కుటుంబాలు ప్రైవేట్ కళాశాలల ఫీజుల భారాన్ని భరించలేకపోతున్నాయి..

విద్యారంగ నిపుణుల సూచనలు: విద్యారంగ నిపుణులు ఈ నిర్ణయాలను పున: సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.. పదో తరగతి ఫలితాలు విడుదలై విద్యార్థులకు తగినసమయం ఇచ్చిన తర్వాతనే అడ్మిషన్లు ప్రారంభిస్తే విద్యార్థులు, తల్లిదండ్రులు సరైన నిర్ణయాలు తీసుకోగలరు అని ఓ సీనియర్ రిటైర్డ్ లెక్చరర్‌అభిప్రాయపడ్డారు.. అలాగే ప్రభుత్వ కళాశాలల సామర్థ్యాన్ని పెంచి వాటిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని వారు సూచిస్తున్నారు.. జిల్లాలో విద్యాశాఖనిర్ణయాలు ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రశార్థకాలను లేవనెత్తుతున్నాయి.. ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీన పరుస్తున్నాయన్న విమర్శలువినిపిస్తున్నాయి.. ఈ సమస్యలను పరిష్కారించకపోతే విద్యా వ్యవస్థ మరింత గందరగోళంలోకి వెళ్లే ప్రమాదం ఉందని, ప్రభుత్వం విద్యార్థులఆందోళనలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అందరూ కోరుతున్నారు..

గ్రంధాలయ పునర్వికాసం సాదిద్దాం

పత్తికొండ,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
గ్రంధాలయ పునర్వికాసం సాదిద్దాం అని ఉద్యమ వేదిక జిల్లా కన్వీనర్ కొత్తపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక శాంతి టాలెంట్ స్కూల్లో డాక్టర్.లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయయన మాట్లాడుతు ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులు 8శాతం గ్రంధాలయ సెస్ కలిపి ఉంటుందని, ఆనిధులను వివిధ గ్ర్ధాలయాల్లో కొత్త పుస్తకాలు, ఫర్నిచర్, నూతన సాంకేతిక గ్రంధాలయం వనరులను సమకూర్చడానికి ప్రభుత్వం కృషి చేయలన్నారు. సాహిత్య, సాంస్కృతిక ,మానసిక వికాసానికి తోడ్పడుతున్న గ్రంధాలయాలు నేడు కనీస సౌకర్యాలు లేక దీనావస్థలో ఉన్నాయని వాటి ఉనరుజ్జీవనం ద్వారా వెలుగులు నింపే భాధ్యత నేటి సమాజంపై ఉందని ఆయన తెలిపారు.అందువలన ఈ నెల 27న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రంధాలయ పనర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర సదస్సు జరుగుతుందని అభిలాష కలిగిన వారందురు భాగస్వామ్యమం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ ఉద్యమ వేదిక జిల్లా సభ్యులు రామోహాన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,చెన్నకేశవరావు, మారుతి, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

దురాత్మశక్తులను ఓడించి గెలిచిన రోజే పునరుత్థానం(ఈస్టర్)

చాగలమర్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : యేసుక్రీస్తు సర్వమానవాళి పాప పరిహారార్థమై శిలువలో మరణించి, సమాధి చేయబడి దురాత్మ శక్తులను ఓడించి మృత్యుంజయుడై మరణం గెలిచిన రోజే పునరుత్థానం(ఈస్టర్) పండుగని ముత్యాల పాడు సిఎస్ఐ చర్చి ఫాస్టర్ రెవరెండ్ సంజీవరాజు, కెపి తండా గుడ్‌షెప్పర్డ్ గాస్పెల్ చర్చ్ ఫాదర్ బ్రదర్ విజయ్‌కుమార్, ఆర్‌సిఎం చర్చి రెవరెండ్ ఫాదర్ ప్రకాష్ అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో ప్రసంగిస్తూ క్రీస్టు మరణం, భూస్థాపన, పునరుత్థానం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బోధిస్తూ ప్రతి మానవుడు సుఖశాంతులతో జీవిస్తూ కడ వరకు ఆయన చెప్పిన బోధనలను అనుసరిస్తూ నిరీక్షించాలన్నారు. ఏడాదికి ఒకసారి పండుగరోజున మాత్రమే దేవుని ఆరాధించడం, తర్వాత కనిపించకపోవడం అవిశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రత్యేక ఆరాధన తర్వాత పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. మండలంలోని అన్ని చర్చిల్లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలో చర్చి సంఘ పెద్దలు, సంఘసభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధకుడు సిఎం చంద్రబాబు

చాగలమర్రి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
స్వర్ణాంధ్రప్రదేశ్ సాధకుడు, నవయువకుడు, నిత్య శ్రామికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఎంఎస్.అన్సర్‌బాష ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండులో సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు భూమా అభిమానులు, ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదేశాలమేరకు కేక్ కటచేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సారథ్యంలో యువతకు భరోసా కల్పించేందుకు కంపెనీలను ఏర్పాటుచేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం ఒక యువకుడి తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ పనిచేస్తున్నారని కితాబునిచ్చారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కొన్ని అమలుపరిచారన్నారు. వ్యవసాయాన్ని పెంపొందించేందుకు ప్రాజెక్టులపై దృష్టిపెట్టారన్నారు. విశాఖకు టిసిఎల్ కంపెనీ తీసుకువచ్చి ఒక ఐటి హబ్‌గా మార్చాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయయుడు, ఐటిశాఖ మంత్రి నారాలోకేష్ అహర్నిశలు శ్రమపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు చేస్తున్న సేవలను తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొలిమిహుసేన్‌వలి, కొలిమిషరీఫ్, అదిముద్దీన్, కొలిమిమాబు, షరీఫ్, జెట్టినాగరాజు, జల్సాగౌస్, గంగులప్రతాప్, కొలిమిమాబాష, మురళీ, అజీం, టైలర్ కాదర్, గఫార్, మక్బుల్, రాజేష్, గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సి.ఎం.చంద్రబాబు జన్మదిన వేడుకలు

తుగ్గలి,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
మండల కేంద్రమైన తుగ్గలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు పార్టీ కార్య నిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి, రైతు సంఘం నాయకుడు మనోహర్‌చౌదరి, ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.ఎం.చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాట పటిమతో సాధించే వరకు విరామం ప్రకటించని కార్య దక్షితతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత తెలుగు వెలుగు నారా చంద్రబాబునాయుడు 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుధీర్ఘ గాధ అని వారు పేర్కొన్నారు. నాలుగు శతబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతు ఒన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు తనదైన ముద్ర వేసుకున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి. ఒమ్ము వెంకటేష్, కృష్ణమూర్తి చౌదరి, రాతన ఈరమ్మ, రవి,మై.రాముడు, సత్యప్రకాష్, రాంపురం మద్దిలేటి, మాజీ ఎంపిటిసి పలే వెంకటేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీస్తు పునరుత్థాన వేడుకలు

మంత్రాలయం,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదవారం యేసుక్రీస్తు వారి పునరుత్థాన వేడుకలు ఘనంగా జరిగాయి.డివిజనల్ చైర్మెన్ వేదనాయకం సంఘ కాపరులు జాన్‌వెస్లీ,రాజన్న ఆధ్వర్యంలో వేకువజామునుండే ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రతి ఇంటికి తిరుగుతూ క్రీస్తు పునరుత్థాన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వాదాలు అందజేశారు.ముఖ్యంగా మండలంలోని మాధవరం,రాంపురం,కాచాపురం, రచ్చుమర్రి,మాలపపల్లి, సింగరాజనహళ్ళి, వగరూరు,వి.తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చిలకలడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో సెక్రటరీ భూపతి,వినోద్,నతానియేలు,పాల్‌రాజు,తిమోతి,మేకల తిమోతి అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కొలిమిగుండ్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ నాయకులు వి.ఆర్.లక్ష్మిరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డిల ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి పార్టీ కోసం, రా ష్ట్రాభివృద్ధి కోసం, పార్టీ కార్యకర్తల కోసం భువనమ్మతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటు అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం అందదండలతో 2047 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని భారతదేశంలోనే అభివృద్ధి పథంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అందుకు పార్టీ కార్యకర్తలు, టీడీపీ నాయకుల సహకారం ఎల్లప్పుడు ఆయనకు ఉంటుందని ఆ భగవంతుడు చంద్రన్నను ఆశీర్వదించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలే ఉసేన్‌రెడ్డి, శివరామిరెడ్డి, డీలర్ చెన్నారెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, మాజీ ఎంపిటిసి శేఖర్, ఉలువల ప్రసాద్, బొట్టుస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు నిర్వహించిన టీడీపీ శ్రేణులు

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఇతర నాయకులతో కలిసి ముందుగా కేక్‌కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల నాయకులు భీమేశ్వరరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, రవీంద్ర నాయక్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిలేటయ్యలో ముఖ్యమంత్రి పేరు మీదుగా ప్రత్యేక పూజలు

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయాల్లో ఉపకమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో వేదపండితులు, ప్రధాన అర్చకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నామ నక్షత్రంతో పూజలు నిర్వహించి స్వామి వారికి అష్టోత్తర నామ సోత్రం చదివారు. అనంతరం మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి, వేదపండితులు జ్వల చక్రవర్తి, కళ్యాణచక్రవర్తి పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

– 538 మంది రోగులకు వైద్య పరీక్షలు
– ప్రతిఒక్కరూ ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు...
– ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా అధ్యక్షులు శ్రీనాథ్‌గుప్తా
– అవోపా, వామ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఆదోనిలీగల్, ఏప్రిల్20, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీలోని సంస్కృతి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా 13 మంది డాక్టర్లతో జ్యోతి ప్రజ్వలన చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. కర్నూలు కిమ్స్ ఆసుపత్రి, నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి, ఆర్బిట్ డయాగ్నస్టిక్స్, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు ఆదోని పట్టణ అవోపా మరియు వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఇందులో ఉచితంగా గుండె, ఎముకలు, గొంతు, ముక్కు, చెవి, కంటి పరీక్షలను ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. మొత్తం 538 మంది రోగులు ఉచిత చికిత్సలు పొందారన్నారు. రూ.2500 విలువైన 2డీ ఎకో టెస్ట్, ఈసీజీ, బీపీ, షుగర్, టీఎన్‌టీ మొదలైన పరీక్షలు చేశామన్నారు. అవసరమైన 86 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిమిత్తం నంద్యాల శాంతిరాం ఆసుపత్రికి పంపామన్నారు. అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తామని చెప్పారు. అవోపా, వామ్ ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాల్లో ముందుంటుందన్నారు. ప్రతిఒక్కరూ అవోపా, వామ్ చేపట్టే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వైద్యులు వెంకటేష్, రాజేష్‌రె

విజనరీ లీడర్ సిఎం చంద్రబాబునాయుడు : జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు

- తెదేపా శ్రేణుల ర్యాలీ,వందలాది కార్యకర్తల నడుమ సిఎం పుట్టినరోజు వేడుకలు..
- ఆసుపత్రిలో రోగులకు పాలు,బ్రెడ్లు,పండ్లు పంపిణీ..

వెల్దుర్తి,ఏప్రిల్20,ప్రభాతవార్త

విజనరీ లీడర్ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు.ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో తెదేపా శ్రేణులు వేడుకలతో పాటు సేవాకార్యక్రమాలు చేపట్టారు.స్థానిక తెదేపా కార్యాలయం నుంచి జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,సిహెచ్సి అభివృద్ధి కమిటీ మెంబర్ తిరుమలేష్గౌడ్,మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్,మండల తెదేపా నాయకులతో కలిసి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.పాతబస్టాండ్లో ముందుగా అంబేద్కర్,తెలుగుతల్లి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అరి ంచారు. అనంతరం వందలాది తెదేపా కార్యకర్తల నడుమ సిఎం చంద్రబాబునాయుడు పుట్టినరోజు కేక్ను సుబ్బరాయుడు కటచేయగా కార్యకర్తలు ఆయనకు కేక్ను తినిపించారు.నిరుపేదలకు మిఠాయిలు, మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ చంద్రబాబు నాయుడు ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన పరిపాలన,సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ ఉన్న సమయంలో హైదరాబాద్ను ఐటి హాబ్గా చేశారన్నారు.చంద్రబాబునాయుడుభారతీయ రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో నేడు 75వ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నార న్నారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ తనదైన ముద్ర వేశారన్నారు.ఆయన రాజీయ చతురత,పరిపాలన దక్షత,ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయన్నారు.ఎన్నికల సమయం

లో ఇచ్చిన హమీలన్నీ సిఎం చంద్రబాబునాయుడు రాబోవు రోజుల్లో నెరవేరుస్తారన్నారు.ఇప్పటికే చాలా వరకు సంక్షేమపథకాలు అమలు అవుతున్నాయన్నారు.అనంతరం వెల్దుర్తి సిహెచ్సి వైద్యశాలలో రోగులకు జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.బాలచం ద్రారెడ్డి,పార్టీ నాయకులతో కలిసి పాలు, బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు లక్ష్మీరెడ్డి,యం. రామాంజనేయులు,గుంటుపల్లి ఈదుల వెంకట రాముడు, బోగోలు సర్పంచ్ అమర్నాథ్గౌడ్, నర్సాపురం రాజేశ్వరరెడ్డి, రామక్రిష్ణఆచారి, రామస్వామి,మంగంపల్లి శ్రీనివాసులు,పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి(అజయ్కుమార్రెడ్డి),కోదండపాణి,సి ాచాసి అభివృద్ధి కమిటీ మెంబర్ తిరుమలేష్గౌడ్, మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్,పార్టీ నాయకులు రామచంద్రనాయుడు, రత్నాపల్లి ఆనంద్,బజారు,రత్నాపల్లి ప్రసాద్, రాఘవేంద్రగౌడ్,రాంబాబు,లక్ష్మీనాథ్,మహేష్,శ్రీనివ ాసులు, తదితరులు పాల్గొన్నారు.

-గుంటుపల్లిలో సిఎం జన్మదిన వేడుకలు...

మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఆదివారం ఏపి సిఎం నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను గ్రామపెద్దలు,సీనియర్ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ను కటచేసి మిఠాయిలను ప్రజలకు పంచిపెట్టారు.గుంటుపల్లి తెదేపా నాయకులు శేషిరెడ్డి,పెద్దవెంకటేశ్వర్లు, భాస్కర్,శేషన్న,రాజశేఖర్ దామశివ నారాయణ, బళ్లారి రామాంజనేయులు పాల్గొన్నారు.

పిల్లలకు చదువుతో పాటు శారీరక వ్యాయామం ఎంతో అవసరం

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః

పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే చదువుతో పాటు శారీరక వ్యాయామం ఎంతో అవసరమని అందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కర్నూలు డిఎస్డీఓ భూపతిరావు అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా చైతన్య విద్యాసంస్థల ఏజిఎం సురేష్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థల ఫౌండర్ స్వర్గీయ డాక్టర్ బి ఎస్ రావు పిల్లలు అన్నిరంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దేందుకు ఈ విద్యాసంస్థలను ఆయన ప్రారంభించడం జరిగిందన్నారు. ఆదివారం చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని సిఆర్ఆర్ సెకండరీ స్కూల్ చైతన్యస్కూల్ క్యాంపస్లో డా.బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ను నిర ్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు హాజరయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్ ప్రత్యేక అహ్వానితులుగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల కర్నూలు జోన్ పిఈటి ఇంచార్జీ డికె రవీందర్రెడ్డి, ఆర్ఐలు రంగారెడ్డి, పిడి వెంకటేష్, సీతారామిరెడ్డి, రామాంజనేయులు, కె కె చౌదరి, 10 బ్రాంచిల స్కూల్ ప్రిన్సిపాల్స్, అని న్ స్కూల్స్ పిఈటిలు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అంగ రంగ వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు.

: ఆదోని నియోజవర్గంలో టిడిపి కార్యకర్తల సంబరాలు

ఆదోని ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభలు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ,తెలుగు యువత నాయకులు భూపాల్ చౌదరి, ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర నాయకులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది, అలానే నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి మాతా శిశు హాస్పిటల్లో పండు బ్రెడ్డు పంచడం జరిగింది. చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురువ కార్పరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు , ముఖ్య నాయకులు, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే మా అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా మాతా శిశు ఆసుపత్రిలో పాలు బ్రెడ్డు పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగింది...

కళలను మరింత ప్రోత్సహిస్తాం

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :

సంఘసంస్కర్త కందూకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం నిర్వహించే తెలుగునాటకరంగ దినోత్సవంలో భాగంగా విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత ్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత ్మక రంగస్థల పురస్కారాన్ని నంద్యాలకు చెందిన డా.రవిక్రిష్ణ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురురాజా విద్యాసంస్థల తరపున డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు ఆదివారం డా.రవిక్రిష్ణకు పూలమాల వేసి శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం రవిక్రిష్ణ మాట్లాడుతూ తన దర్శకత్వంలో కళారాధన, గురురాజా స్కూల్ సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత ్వ నంది నాటకోత్సవాలలో వరుసగా ఏడు సంవత్సరాలు బాలల సాంఘిక నాటికల విభాగంలో రెండు బంగారు, రెండు వెండి, రెండు కాంస్య నంది అవార్డులు అందుకున్నారన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘనత సాధించిన ఏకైకసంస్థ కళారాధన అని డా.రవి క్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్రకమిటీ అధ్యక్షులు డా.మధుసూదనరెడ్డి, లయన్స్క్లబ్ నాయకులు మనోహర్రెడ్డి, శివకుమార్రెడ్డి, విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు

రుద్రవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన రు ద్రవరంలోని అమ్మవారి శాలపరిధిలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం కేక్ కట్ చేసి అందరికీ ఆనందాన్ని ఆహారపొట్లాలను పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో నడిపించే పార్టీ అని కొనియాడారు. మన రాష్ట్రానికి చంద్రబాబు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.దేశంలోనే ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని వారు కితాబునిచ్చారు. దేశంలోనే రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. అనేక సంస్కరణలు చేసి మంచిపరిపాలనా దక్షుడిగా పేరుతెచ్చుకున్నారన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజాసంక్షేమకార్యక్రమాల అమలుతో పాటు పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలుచేసి బాబుకు ఎవరు సాటిరారని నిరూపించుకున్నారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పోలాగురుమూర్తి, అల్లాడిచంద్ర శేఖర్యాదవ్, బీరవోలులక్ష్మీకాంత్యాదవ్, నంద్యాల జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటిరాజారావు, పేరూరిరామనాథరెడ్డి, శింగతలమహేశ్వరరెడ్డి, కొండబోయిన వెంకటరమణ, లింగందిన్నె శివయాదవవ్, నల్లవాగుపల్లెనాగేశ్వరరెడ్డి, ఐటిడిపి సభ్యులు మొలకాగుర్రప్ప, బోయదస్తగిరి, ఫక్కీరగౌడ్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బిజ్జిం 25వ వర్ధంతి వేడుకలు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

పాణ్యం మాజీ యంయల్ఎ బిజ్జిం పార్థసారథిరెడ్డి తండ్రి బిజ్జిం సత్యనారాయణరెడ్డి 25వ వర్ధంతి వేడుకలో ఘనంగా నిర్వహించారు. రేనాటి గడ్డలో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుని రాజకీయ దురందుడిగా పేరొందిన ఉక్కుమనిషి బిజ్జిం సత్యనారాయణరెడ్డి (సత్యంరెడ్డి) అయితే ఈయన ప్యాక్షలో ఒరలో చిక్కుకుని అసువులు బాశారు.1999లో తన కుమారుడు పార్థసారథి రెడ్డికి తెలుగు దేశం పార్టి టికెట్టు ఇప్పంచుకుని విజయం సాదించారు. అనంతరము అమన ప్యాక్షన్ ఒరలో మృతి చెందాడు. ఈయన మృతి చాలా బాదకరమని మారంరెడ్డి బాస్కరరెడ్డి అన్నారు.

ఉపాధి భృతిగా ప్రతి కూలీకి రూ.12వేలు అందించాలి

- ఈనెల 21న కష్టజీవుల పాదయాత్రను జయప్రదం చేయండి
- ఎపి వ్యవసాయ కార్మికసంఘం

ఆలూరు రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : ఉపాధిభృతిగా ప్రతి కూలికి ఏడాదికి రూ.12వేలు అందిండడంతో పాటు వివిధ డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న నిర్వహించే కష్టజీవుల పాదయా త్రను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయకార్మికసంఘం కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భూపేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని సిద్దేశ్వర కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 20వతేదీ నుంచి నేటివరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధికూలీలకు రూ.37కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధిహామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021నవంబరు నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధిహామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. వందరోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని తదితర 21డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికంసఘం ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్రను అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపలి గ్రామం నుంచి ఉదయం 8గంటలకు ప్రారంభిస్తామన్నారు. ఈనెల 22న సాయంత్రం కృష్ణ కళామందిరంలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయకార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపి ఎఐసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ, సిపిఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, వర్గసభ్యులు డి.జగదీష్, వ్యవసాయ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవులశేఖర్, రాష్ట్రడిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్యలు పాల్గొంటారన్నారు. ఈ బహిరంగసభకు పెద్దఎత్తున ఉపాధికూలీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణదాత 75వ జన్మదిన వేడుకలు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

నవ్యాంధ్ర నిర్మాణ దాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు కోవెలకుంట్ల ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి, టౌన్ నాయకులు పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మరళీ సారథ్యములో నిర్వహించారు. ఈసందర్భముగా చంద్రనాయుడు చిత్ర పటానికి పాలబిషేకము చేశారు.అనంతరము చంద్రపోటో ఉన్న బారీ కేక్ను కట్ చేశారు. ఈకార్యక్రమంలో వాసగిరి నాగేంద్ర, కరిమద్దెల లక్ష్మినాగేంద్ర, రాంమోహన్రెడ్డి, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మన గ్రోమోర్ నందు ఉచితంగా భూసార పరీక్షలు

రుద్రవరం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మన గ్రోమోర్ సెంటరు నందు ఉచితంగా భూసారపరీక్షలు నిర్వహిస్తున్నట్లు మేనేజర్ రవికుమార్ తెలిపారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ భూమి సారవంతం తెలుసుకోవడానికి 9063474589 మేనేజర్ సెల్నెంబరుకు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరుతున్నారు.

పోటాపోటీగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

- స్వర్ణాంధ్ర చంద్రబాబుతోనే సాధ్యం-టిడిపి నేతలు

పెద్దకడుబూరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త : టిడిపి అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం పెద్దకడుబూరు మండలంలో మండల టిడిపి నేతలు పోటాపోటీగా వేరువేరుగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్రెడ్డి,మాజీ ఎంపిపి నరవ శశిరేఖల ఆధ్వర్యంలో వారి నివాసంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు కేక్కట్ చేసి జరుపుకున్నారు. అలాగే మండల టిడిపి కన్వినర్ బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో బసలదొడ్డి గ్రామంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తిక్కారెడ్డి అనుచరులు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఇంద్రసేనారెడ్డి, దశరథరాముడు,నీలకంఠరెడ్డిల ఆధ్వర్యంలో తమ నివాసంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వచ్చే నాలుగేళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరేష్గౌడ్,నరసింహరెడ్డి,మీసేవ అంజినేయులు, చిన్నకడుబూరు ఎంజి నరసన్న,బ్రోకర్ లక్ష్మన్న,అంజినేయ,దస్తగిరి, రాజేష్, అయ్యప్ప,యోహాన్,సత్య వివిధ గ్రామాల టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

26న నగరపాలక సర్వసభ్య సమావేశం

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః

ఈనెల 26న నగర పాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు తెలిపారు. మేయర్ బి వై రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటి మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో అప్షన్ మెంబర్లుకు 19 అంశాలతో కూడిన అజెండాను ప్రతులను ఇప్పటికే పంపినట్లు కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దేవాలయ ఆవరణలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

:- ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి నాయకులు

పెద్దకడుబూరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త : మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో ఆదివారం టిడిపి అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను దేవాలయ ఆవరణలో టిడిపి యువ నాయకులు మురళీకృష్ణ యూత్ మరియు టిడిపి సీనియర్ నాయకులు మునెప్ప,మల్దకల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అయితే ఈ వేడుకలు దేవాలయ ఆవరణలో నిర్వహించడంపై గ్రామంలో పలు విమర్శలకు దారితీసింది. ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం భావ్యం కాదని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకుల ఇంటి దగ్గర కాని మరియు ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా చేసుకోవచ్చని కానీ ఇలా దేవాలయంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం మంచి పద్ధతి కాదన్నారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి కార్యక్రమాలు దేవాలయాల్లో నిర్వహించకుండ తెదేపా నాయకులు చూసుకోవాలన్నారు.

ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదినం

కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః

రాష్ట్ర తెలుగేదేశం పార్టీ బ్రహ్మణ సాధికారక కమిటీ కన్వీనర్ బుచ్చి రామప్రసాద్ అదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు యన్ వెంకటరామరాజు ఆధ్వర ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా నగరంలో గల శంకర మఠం నందు శ్రీకామాక్షి సమేత శ్రీచంద్రమౌళీశ్వరస్వామి సన్నిధిలో గోత్ర నామాలతో అర్చనపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో వేదపండితులు శ్రీధర్ శర్మ, రవిశర్మ, హేమంత్ శర్మ మరియు దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ డే వేడుకలు

- మరణపు ముల్లును విరిచిన జయశీలుడు క్రీస్తు
- మానవాళి పాపముక్తి కోసం క్రీస్తు త్యాగం చేశాడు
- రెవరెండ్ ఫాదర్ డీన్ కోలా విజయరాజు

ఆదోనిలీగల్, ఏప్రిల్20, ప్రభాతవార్త; మరణపు ముల్లును విరిచిన జయశీలుడు క్రీస్తు ప్రభువని ఆదోని కతోలిక మండిగిరి బాలయేసు చర్చి విచారణ గురువు డీన్ రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు, కర్నూలుకు చెందిన కతోలిక గురువు ఫాదర్జార్జ్లు అన్నారు. ఈస్టర్ పండగ (పునరుత్థాపన పండగ)ను పురస్కరించుకుని ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా విజయరాజు మాట్లాడుతూ సర్వమానవాళి పాపవిముక్తి కోసం ప్రాణ త్యాగం చేసిన క్రీస్తు తాను చెప్పిన ప్రకారమే తిరిగి మూడో రోజు సజీవుడిగా లేచి మోక్షారోహణ మైనాడన్నారు. ఐక్యతగా, బంధంగా, ప్రత్యేకత కలిగి జీవించాలన్నారు. క్రీస్తు సజీవుడిగా లేవడం సాటిలేని అద్భుతమన్నారు. ఉత్తాన క్రీస్తును ధరించిన మనం ఈ లోకంలో ఐక్యతగా, ఆధ్యాత్మిక శక్తితో బలపడి ముందుకు సాగాలన్నారు. శారీరక వాంఛలతో తొందర పడకూడదన్నారు. చరిత్రకు మూలపురుషుడిగా క్రీస్తు నిలిచాడన్నారు. ప్రేమ, దయ, కారణ, క్షమాగుణం లాంటివి క్రీస్తుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, వేలాదిమంది క్రైస్తవులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు క్రైస్త సంఘాల్లో కూడా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. సీఎస్ఐ, ట్రీనిటీ చర్చి, బెరాయి, సియోను మందిరం, హోసన్న, కల్వరికొండ, మహిమ చర్చిలతో పాటు పలు చర్చిల్లో కూడా ఈస్టర్ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఘనంగా సీఎం చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు

దేవనకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త; మండలకేంద్రమైన దేవనకొండలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చిరప్పలు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, రాజగోపాల్గౌడ్, రాజశేఖర్గౌడ్, మల్లేపల్లి రంగడు, అలారుదిన్నె మల్లయ్య, రామారావునాయుడు, పురుషోత్తంగౌడ్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బీజేపీ మండలాధ్యక్షులు

దేవనకొండ, ఏప్రిల్20, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ను కర్నూలులో ఆదివారం బీజేపీ మండలాధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. దేవనకొండ మండలంలో ఆసుపత్రిలో సమస్యల గురించి, మేజర్ పంచాయతీలో పీహెచ్సీలను ఏర్పాటు విషయంపై వినతి పత్రం అందజేశ్శారు. మంత్రి సత్యకుమార్ ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఆసుపత్రిలోని సమస్యలను, అలగే పి.కోటకొండ ఆసుపత్రి నిర్మాణం కు చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు.

గోవర్ధనగిరిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడు

వెల్దుర్తి,ఏప్రిల్20,ప్రభాతవార్త : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వడ్డె శివయ్య కుమారుడు వడ్డె శ్రీకాంత్ అనే యువకుడు ఆదివారం మామిడిపళ్లను మాగేసే ద్రావణాన్ని త్రాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఆత్మహత్య యత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.గమనించిన కుటుంబసభ్యులు వెల్దుర్తి సిహెచ్సికి తీసుకువచ్చారు.సూపరింటెండెంట్ డాక్టర్.బాల చంద్రారెడ్డి పర్యవేక్షణలో వైద్యులు,వెద్యసిబ్బంది వైద్యచికిత్సలు అందించారు.అయితే మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసిం

ప్రతి విద్యార్థి నైపుణ్యంతో ముందుకు సాగాలి. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

కర్నూల్ విద్య ఏప్రిల్ 20 ప్రభాతవార్త:
ప్రతి విద్యార్థి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యంతో ముందుకు సాగాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం క్లస్టర్ యూనివర్సిటీ ఫర్ మెన్ డిగ్రీ కాలేజీలో తిహాన్ ఫౌండేషన్ ఐఐటి హైదరాబాద్ వారి సహకారంతో ఐఐటి డిఎం కర్నూలు వాళ్ళ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం " రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ డ్రోన్స్" దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఏప్రిల్ 16 నుంచి 20 తేది వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పనికి డ్రోన్ తోనే ఉపయోగము ఉంటుందని విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని డ్రోన్ టెక్నాలజీ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులైన పిచికారి తదితర పనులను డ్రోన్ సాయంతో చేస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాకు ఒక

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉండాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని ఆమె తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం 18 గంటలు పనిచేస్తున్నారని విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఆదివారం రోజు ఉదయం ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం నిరుద్యోగులకు ఒక వరంగా ఉపయోగపడుతుందని, మంచిగా చదువుకొని డీఎస్సీ ఉద్యోగం సాధించాలని విద్యార్థులకు సూచించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఓర్వకల్లు ప్రాంతంలో 300 ఎకరాలతో డ్రోన్ హబ్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ డ్రోన్ పైలెట్ ప్రాజెక్టుతో పదివేల మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, 35000 మందికి డ్రోన్ పైలట్లుగా ట్రైనింగ్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు లో ఉన్న ఎయిర్పోర్ట్ రన్వేను డ్రోన్ టెస్టింగ్ కోసం డ్రోన్ టెస్టింగ్ కోసం వాడే అవకాశం ఉందన్నారు. ఈ ఓర్వకల్లు హైదరాబాద్కు, బెంగళూరుకు దగ్గరగా ఉండటంవల్ల ఈ ప్రాంతాన్ని సెలెక్ట్ చేశారన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. , క్లస్టర్ యూనివర్సిటీ ఫర్ మెన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ఈ మధ్యకాలంలో బాగా అభివృద్ధి చెందిందని ప్రతి పనిలోనూ డ్రోన్ టెక్నాలజీ ఉపయోగం ఉంటుందన్నారు. విద్యార్థులు డ్రోన్ గురించి బాగా తెలుసుకోవాలి అన్నారు. ట్రీబుల్ ఐటీ సహ ఆచార్యులు డాక్టర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్త విషయాల గురించి తెలుసుకోవాలన్నారు. డ్రోన్ కెమెరా కన్వీనర్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్సిటీ ఎస్సీ కులానికి చెందిన 50 మంది విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించబడినదని, వీళ్లకు ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా ఇచ్చామన్నారు. దీనితోపాటు క్లస్టర్ యూనివర్సిటీ 50 మంది ఇతర కులాల విద్యార్థులకు "బూట్ క్యాంప్ డ్రోన్ టెక్నాలజీ " శిక్షణ కార్యక్రమము నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ అక్తర్ బాను, ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్స్ సిహెచ్ సరస్వతి, జి. విజయలక్ష్మి, మొహమ్మద్ వాయిజ్, కె. లక్ష్మణ గుప్తా, రిసోర్స్ పర్సన్స్, ట్రిబుల్ ఐటీ అధ్యాపకులు పి.కిషోర్, కే నాగరాజు, కెవి ఈశ్వర మూర్తి, నరేష్ బాబు, రవికుమార్, పాండియరాజన్, విశ్వేశ్వర రెడ్డి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు

: టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో. టీడీపీ మాజీ ఇంచార్జి గుడిసె అది కృష్ణమ్మా ఆధ్వర్యంలో వేడుకలు

ఆదోని ఏప్రిల్ 20 ప్రభాతవార్త :
ఆదోని నియోజకవర్గం లోని కృష్ణమ్మా ఆధ్వర్యంలో సమక్షంలో కేక్ కటింగ్ చేసి చంద్రబాబు.. నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంతోషకరమైన వాతావరణంలో బాబు జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా అదికృష్ణమ్మ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా జీవితాంతం అహర్నిశలు కృషి చేసే రాజర్షి... రేపటి తరం భవితను తీర్చిదిద్దిన మహాశిల్పి నవ్యాంధ్రకు దిక్సూచి అయిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు తెలుగు జాతి గర్వించే జాతీయ స్థాయి నాయకుడు భారత దేశంలో అత్యంత పరిణతి చెందిన రాజకీయ నాయకుల్లో ఒకరు అటువంటి మహానేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి 75వ జన్మదిన వజ్రోత్సవ శుభాకాంక్షలు. మండగిరి లో కృష్ణమ్మా నివాసంలో టీడీపీ అభిమానులు నాయకులు కార్యకర్తలు బాలకృష్ణ ఎన్టీఆర్ కళ్యాణ్ రామ్ అభిమానుల ఆధ్వర్యంలో కేకు కాట్ చేయడం అనంతరం మోటార్ బైకు ర్యాలీ నిర్వహించరు మరియు ఆదోని ప్రభుత్వ మాత శిశువు కనుప్పుల ఆసుపత్రి లొ సిబ్బంది మరియు రోగుల ఆధ్వర్యంలో పండ్లు బ్రేడ్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ రాష్ట్ర నాయకుడు గోపాల్, బలాదూర్ బజారుప్ప కురువ సోమన్న రాగప్ప మహాల్గిగప్ప కపటి మాజీ టిడిపి సర్పంచ్ మాధవ్ గనేకల్ మల్లయ్య సుంకన్న సవరప్ప ఎల్లప్ప బాబురావు లక్ష్మీ కాంత్ రెడ్డి లక్ష్మన్న మాంత్రిక ముని వెంకటేష్ నాగేంద్రబాబు ఈశ్వర బైచిగేరి ఛాటంకార్ కాశీం అశోక్ అంజి పెసలబండ పురుషోత్తం మహాదేవ్ చంద్ర చిరంజీవి విజయ్ భరత్ వెంకటనారాయణ చిట్టి రాఘవరెడ్డి మహాలింగ మారుతీ మాజీ కౌన్సిలర్ టీడీపీ నాయకులు సర్పంచ్ లు ఎంపీటీసీ లు నందమూరి అభిమానులు తదితరులు పాలుగోన్నారు

బొలెరో కారు ఢీ

– బాలిక మృతి

కొలిమిగుండ్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:
కొలిమిగుండ్ల మండలంలో కారు, బొలెరో వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో చిన్నారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని రాఘవరాజుపల్లె గ్రామ సమీపంలో ఓబన్న బండల ఫ్యాక్టరీ దగ్గర కారు, బొలేరో వాహనాలు ఢీకొన్నాయి. తాడిపత్రి మండలం బ్రాహ్మణంపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, జోస్యహర్షిణిరెడ్డి(6), వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, సావిత్రి, ఏటూరి శ్రీనివాసరెడ్డి, లక్ష్మిదేవిలు కారులో తాడిపత్రి నుండి కొలిమిగుండ్ల వైపుకు వస్తుండగా కారును ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలు కావడంతో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా జోస్యహర్షిణిరెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఏటూరు శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు.

ఆంధ్ర రాష్ట్రానికి దార్శనికుడు సిఎం చంద్రబాబు

– టిడిపి ఇంఛార్జ్ రాఘవంద్రరెడ్డి

మంత్రాలయం,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రానికి దార్శనికుడు సిఎం చంద్రబాబు నాయుడని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామ టిడిపి కార్యాలయంలో చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కటౌచేసి సంబరాలు చేసుకున్నారు.అందరికీ స్వీట్లు ప ంచిపెట్టారు.ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డిమాట్లాడుతూ ఈ వయసులో కూడా సిఎం రాష్ట్రానికి చేస్తున్న సేవలను కొనియాడారు.చంద్రబాబు హయాంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ బస్తిపాటి కార్యాలయలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః
ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు కేక్ కటౌచేసి చంద్రబాబు నాయుడుకు బర్త్ డే విశేష్ చెప్పారు. అనంతరం నగరంలోని అశోక్ నగర్ వద్ద ఉన్న పట్టణ నిరాశ్రయుల మహిళా గృహంలో నిత్యావసర వస్తువుల సరుకులను ఎంపీ బస్తిపాటి పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడ నవ యువకుడిగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధే చంద్రబాబు ధ్యాస, శ్వాస, ఆశ అన్నారు. ఇక నిరాశ్రయుల గృహంలో ప్రతిరోజు భోజనం ఏర్పాటుకు తన వంతు కృషిచేస్తానన్న ఎంపీ రాష్ట్రంలోని పేద ప్రజలను ధనికులను చేసేందుకే పి-4 పాలసీని తీసుకోచ్చారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా పిర్యాదుల పరిస్కారవేదిక

నంద్యాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్తప్రతినిధి
ఈ నేల 21వ తేది సోమవారము నేడు కలెక్టరేట్‌లోని పిజిఆర్ యస్‌హాలు నందు ప్రజా పిర్యాదుల పరిసా ్కర వేదిక కార్యక్రమము ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు కలెక్టరు జి.రాజకుమారి అదివారము ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సూచనలమేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోపిజిఆర్‌యస్ కార్యక్రమాన్నిఇ ఉదయం 9.30లకే ప్రారంబించి మద్యహ్నాము12.30గంటలకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టరు చెప్పారు.

చంద్రబాబు పాలనలో నేను ఎమ్మేల్యే కావడం నా పూర్వజన్మ సుకృతం

– ఎమ్మేల్యే గిత్తా జయసూర్య
నందికొట్కూరు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:
నవ్యాంధ్రప్రదేశ్ విజనరీ లీడర్, రాజనీతిజ్ఞుడు, నిత్యశ్రామికుడు,రాష్ట్రప్రగతి మార్గదర్శకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో నేను ఎమ్మేల్యేగా పనిచేయడం నా పూర్వజన్మ సుకృతమని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవం పురస్కారించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మేల్యే ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశలవారిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది, మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, మాల మాదిగలకు న్యాయం చేయాలని ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అమోదం తెలుపడమైందని, ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి జస్టీస్

పున్నయ్య కమీషన్ ఏర్పాటు చేసిన విజనరీ నాయకుడుకి ఏకలవ్య శిష్యునిగా ఆయన బాటలో ఎమ్మేల్యేగా పని చేయడం నా అదృష్టమన్నారు. అనంతరం స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణి చేసి, పట్టణంలోని వృద్దులు, ఆనాధలు ఉన్న ఆశ్రమంలో అన్నదానం చేశారు. నిరంతరం శ్రమించే నాయకుడు సి.ఎం.చంద్రబాబు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అందరు దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరంప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు మొల్ల జాకీర్‌హుస్సేన్, బాస్కర్‌రెడ్డి, టడిపి నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, కృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ముర్తుజావలి, రామేశ్వర్‌రెడ్డి, లాయర్ జాకీర్, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించిన మంత్రి బిసి

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి

బనగానపల్లెలోని మంత్రి కా ్యంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలికసదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి ఆదివారం ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరిచారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన వివిధవర్గాల ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. అలాగే పలువురు నాయకులు, అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు.

చంద్రబాబుతోనే నవ్యంధ్రా అభివృద్ధి

–ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్తః
దేశం గర్వించదగ్గ గొప్ప నేత ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు అని ఎమ్మల్యే గౌరిచరితారెడ్డి అన్నారు. రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసి చైర్మన్ డి శ్రీరాములు ఆద్వర్యంలో హోమ్ అఫ్ హోప్ చిన్నపిల్లల అనాద ఆశ్రమంలో ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టిడిపి యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయి చంద్రబాబు జన్మదినం సందర్భంగా పిల్లలకు దుస్తులు, రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. కేక్ కటౌచేసిన అనంతరం పిల్లలకు భోజనాలు వడ్డించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ నవ్యాంధ్రను అభివృద్ధి వైపు నడిపిస్తు అనేక పరిశ్రమలు తీసుకువస్తున్నారని అదేవిదంగా పాణ్యం నియోజకవర్గంలో జయరాజ్ స్టీల్, ఎయిర్‌పోర్టు, డిఆర్‌డిఓ ఇంకా చాల పరిశ్రమలు తీసుకువచ్చారని, డ్రోన్ హాబ్‌లు తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో పాలకొలను సుధాకర్‌రెడ్డి, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు

: ఆత్మకూరు పట్టణంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసిన తెలుగు తమ్ములు
: శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం
: శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో తెలుగు తమ్ములు

ఆత్మకూరు,ఏప్రిల్20,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రా ష్ట్రప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో రుణపడి ఉన్నారని శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకుడు యుగందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి కక్కట్ చేసి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మహానంది రాజేంద్రారెడ్డి, విఆర్ఎస్‌పి ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, నర్సయ్య, టిడిపి తెలుగు యువత నాయకులు ఆర్.సతీష్‌బాబుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో అన్ని గ్రామాలలో, మండలాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికలో ఇచ్చిన హమీలను నేరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హాటల్ క్రిష్ణయ్య, రాంమూర్తి, అస్రప్‌అలి, హైస్కూలు విద్యాకమిటి చైర్మన్ శివకుమార్, మల్లెఏలిషా, శాలిపైల్వాన్, ఫఠాన్ నాగూర్‌ఖాన్, ఉమాదేవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా అటవీశాఖలో ప్రకంపనలు

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి
నంద్యాల జిల్లా కేంద్రంలోనిఅటవీశాఖలో ఒక వివాదస్పద అధికారిపై రాష్ట్రస్థాయిలో ఒక కేసుకు సంబంధించి ప్రకంపనలు సృష్టిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు మండలంలోని డి.వనిపెంట చెక్‌పోస్టుపై ఎసిబి అధికారులు 2021 జనవరి29న దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగానే రికార్డుల్లో నమోదైన ప్రకారం 46.699 టన్నుల ఎర్రచందనం మాయమైనట్లు గుర్తించారు. ఇటీవల అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కొంతమంది అధికారులపై అభియోగాలు నమోదుకు ఆదేశించారు. అప్పట్లో అక్కడ పనిచేసిన ఒక అధికారి ప్రస్తుతం నంద్యాల అటవీశాఖ పరిధిలో ఓ డివిజన్‌లో పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. సదరు అధికారిపై కేసు నమోదైందని వార్త వెలుగులోనికి రావడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సదరు అధికారిపై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తుంది. తన వద్ద పనిచేసే క్రింది స్థాయి మహిళా ఉద్యోగులపై వివక్ష చూపించడమే కాకుండ పలు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఒకసారి ఎసిబి అధికారులు దాడులు నిర్వహించిన సందర్భంలో లంచం వ్యవహారంలో క్రింది స్థాయి సిబ్బందిని బలిచేసినట్లు సమాచారం. అక్కడ ఏంచేసినా చెల్లుబాటు అయిందని ఇక్కడ కూడ అది చేస్తే చెల్లుబాటు అవుతుందనే ధోరణిలో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నంద్యాల డివిజన్‌లో కూడ అక్రమాలకు పాల్పడటంతో పాటు అక్రమవసూళ్లకు తెరలేపారు అనేది విస్తృతంగా ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. మహానందిలో కొన్ని నెలల క్రితం కొందరు నిందితులను అరెస్టు చేసే క్రమంలో అధికారి వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. అటవీశాఖ సిబ్బందితో పాటు తనపై దాడి జరిగినా కూడ కేసు నమోదుచేయకుండ ఉండటం వివాదాస్పదంగా మారింది. వీటన్నింటికి కారణం సుంకంబులు సమర్పయామి వ్యహారంలో భాగమేనని పలువురు భావిస్తున్నట్లు ప్రచారం. వక్రబుద్ధి మారని అధికారి నేటికి కూడ తనదైన శైలిలో క్రిందిస్థాయి మహిళా ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నినెలల క్రితం మహానంది క్షేత్రానికి దైవదర్శనార్థం ఒక రాష్ట్ర స్థాయి అటవీశాఖ అత్యున్నత అధికారి రాగా అంటీఅంటనట్లు వ్యవహరించడం తీవ్ర విమర్శలతో పాటు దూమారం రేపింది. ఎర్రచందనం దుంగలు మాయం అవడం వ్యవహారంలో కూడ కర్త, కర్మ, క్రియ ఆ అధికారి అని అటవీశాఖ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. వేయి రాబంధులు తిన్న గద్దఒక్కగాలివానకు దెబ్బతింది అన్నచందంగా అధికారి పరిస్థితి తయారైనట్లు అటవీశాఖ వర్గాల్లో చర్చమొదలైనట్లు సమాచారం. లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము మాయం అవడం, అందులో కొందరు అటవీశాఖ అధికారులతో పాటు అక్కడ నుంచి బదిలీపై వచ్చి ప్రస్తుతం నంద్యాల అటవీశాఖ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న ఆ అధికారిపై అందరి చూపు పడినట్లు సమాచారం. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని బదిలీ చేస్తారా, అభియోగాలు నమోదు అయిన తర్వాత అరెస్టులు ఉంటాయా అనేదానిపై అటవీశాఖలో ఉత్కంఠత నెలకొన్నట్లు తెలుస్తుంది.

జిల్లా వ్యాప్తంగా లాడ్జీల తనిఖీలు

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త ప్రతినిధి
నంద్యాల జిల్లా ఎస్‌పిఇ అధిరాజ్ రాణాసింగ్ ఆదేశామేరకు శనివారం రాత్రి నంద్యాల జిల్లాలోని నాలుగుసబ్‌డివిజన్లలో పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జీలో బసచేసిన వారి వివరాలు రిజిష్టర్ ఆధారంగా పోలీసు అధికారులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాడ్జిల పరిసరాలు తప్పనిసరిగా కనిపించేలా యజమానులు సిసికెమెరాలు ఏర్పాటుచేయలని సూచించారు. లాడ్జిలకు వచ్చే వారి వివరాలు, ప్రభుత్వ ఆధారిత ధృవపత్రాల ఆధారంగా సంబంధిత రిజిష్టరులో నమోదు చేసుకోవాలన్నారు. లాడ్జిలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అనుమానం ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు. లాడి ్జలలో అసాంఘిక , చట్ట వ్యతిరేక కార్యకలపాలు జరగుకుండ యజమానులు తగు చర్యలు తీసుకోవాలని లాడ్జి నిర్వాహకులకు పోలీసు అదికారులు తెలియజేశారు. ఈ తనిఖీలో అనుమానం ఉన్న వారి వ్యక్తుల వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు క్షుణ్ణంగా వారిని విచారించామని పోలీసులు తెలియజేశారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఆలూరు రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీమార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరునారాయణతో కలిసి అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాలవేసిన అనంతరం టిడిపి కార్యాలయంలో కార్యకర్తల నడుమ కేక్‌కటౌచేసి అందరికీ ఆనందాన్ని పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో చంద్రబాబు గొప్పనేతగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, ఆలూరు బ్రాంచి కెనాల్ డిసి చైర్మన్ కిష్టప్ప, మండల కన్వీనర్లు అశోక్, తిప్పయ్య, సుధాకర్, పరమారెడ్డి, నాయకులు గిరి, మల్లేష్‌గౌడ్, అట్టేకల్‌బాబు, తిమ్మయ్య, నరసప్ప, కొమ్మురామాంజనేయులు, పాల్‌రెడ్డి, ముద్దురంగ, రాము, రమేష్, వన్నూరు, వల్లి, మసాలా జగన్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపాలనలో రాష్ట్రం సుభిక్షం

–రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠంశివప్రసాద్, జ్యోతి

ఆలూరు రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
ముఖ్యమ ంత్రి చంద్రబాబునాయుడు చరిత్రకారుడని టిడిపి రాష్ట్ర ఆర్గనై